కలెక్టరేట్ వద్దకు ర్యాలీగా వెళ్తున్న రైతుసంఘం నాయకులు

ప్రయివేటుకు ఇండస్ట్రియల్ పార్కులు

◆ఉమ్మడి జిల్లాలో గుర్తింపు

◆పరిశ్రమల పేరుతో తీసుకున్నా.. ఏర్పాటు శూన్యం

◆రైతుల భూములను ప్రయివేటుకు అప్పగించే కుట్ర

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఇక నుంచి ఇండస్ట్రియల్ పార్కులను ప్రయివేటుకు అప్పగించే విధంగా ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఇప్పటి వరకు ఎపిఐఐసినే నేరుగా భూముల సేకరణ మొదలుకుని మౌలిక సదుపాయల కల్పన వరకు చేస్తూ ఉండింది. ఇక నుంచి ప్రయివేటు సంస్థలకు ఈ బాధ్యతలను అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏ జిల్లాలో ఎక్కడ పారిశ్రామిక పార్కులున్నాయి. అవి ఏ దశలోనున్నాయన్నది కూడా తెలియజేసింది. ఈ మేరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు చోట్ల పరిశ్రమల పేరుతో సేకరించినవి ఉన్నాయి. ఇందులో ఎన్ని నడుస్తున్నాయన్న వివరాలను పొందుపరిచింది.

అనంతపురం జిల్లాలో..

అనంతపురం జిల్లాలో మొత్తం 16 చోట్ల ఇండస్ట్రియల్ పార్కులున్నాయి. ఇందులో రెండు చోట్ల నాన్ ఆపరేషనల్ ఉన్నాయి. సజ్జలదిన్నె పారిశ్రామిక వాడ కోసం 3.10 ఎకరాలు సేకరించారు. ఇందులో ఇప్పటి వరకు ఆపరేషన్స్ జరగలేదు. ఇక తిమ్మసముద్రం వద్ద 606 ఎకరాలు పరిశ్రమల కోసం దశబ్ధకాలం క్రితమే రైతుల నుంచి సేకరించారు. ఇప్పటి వరకు పరిశ్రమ ఏర్పాటు జరగలేదు. ఇక్కడ ఈ స్థలాన్ని ప్రయివేటుకు అప్పగించా అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఇవి కాకుండా గుంతకల్లులో 57.31 ఎకరాలే కేటాయిస్తే 36.35 ఎకరాల్లోనే పరిశ్రమల ఏర్పాటు చేయడం జరిగింది. ఇక గుత్తిలో 51.51 ఎకరాలు కేటాయిస్తే 35 ఎకరాల్లో పరిశ్రమల ఏర్పాటు చేయడం జరిగింది. రాప్తాడు ఎంఎస్ఎంఇ పార్కులో 50.12 ఎకరాలు కేటాయిస్తే 26.45 ఎకరాల్లో ఏర్పాటై ఉన్నాయి. ఇవి కాకుండా అనంతపురం, రాప్తాడు, తాడిపత్రి ప్రాంతాల్లోనున్న పారిశ్రామికవాడల్లో ఇప్పటికే పూర్తి స్థాయి పరిశ్రమలు ఏర్పాటై ఉన్నాయి.

సత్యసాయి జిల్లాలో...

సత్యసాయి జిల్లాలో మొత్తం 33 ప్రాంతాల్లో పారిశ్రామికవాడలను గుర్తించారు. ఇక్కడ అత్యధికంగా నాన్ ఆపరేషనల్స్ వాడలే ఉండటం గమనార్హం. 18 పార్కులు ప్రారంభానికే నోచుకోకుండా ఉన్నాయి. మడకశిర, ఆర్.అనంతపురం వద్దనే 850 ఎకరాల వరకు భూములను రైతుల నుంచి 2012లో సేకరించారు. ఇప్పటి వరకు అక్కడ పరిశ్రమ ఏర్పాటు జరగలేదు. టేకులోడు వద్ద 175 ఎకరాలు, ఆమడగూరు వద్ద 400 ఎకరాలు ఇవి కాకుండా యర్రమంచి, అమ్మవారిపల్లి, కప్పలబండ, దాదలూరు తదితర ప్రాంతాల్లోనూ ఇదే రకంగా పరిశ్రమల కోసం సేకరించి కొంత వరకు ప్రారంభమై చాలా వరకు భూములు ఖాళీగానే ఉన్నాయి.

వేలాది ఎకరాలు బీడుగానే

మధ్య తరహా పారిశ్రామికవాడలే కుండా భారీ పరిశ్రమల ఏర్పాటు కోసమని కేటాయించిన వేలాది ఎకరాలు కూడా బీడుగానే ఉన్నాయి. ఇందులో లేపాక్షి నాలెడ్జి హబ్ కోసమని చిలమత్తూరు మండలంలో 8844 ఎకరాలు ప్రయివేటు సంస్థకు కేటాయించారు. ఆ సంస్థ కేటాయించిన భూములు ఇప్పటికీ బీడుగానున్న విషయం తెలిసిందే. ఇది కాకుండా రసోయి ప్రాపర్టీట్‌కు పెద్దఎత్తున భూములు కేటాయించారు. ఈ పరిశ్రమలు ఏర్పాటు జరగలేదు. ఇప్పుడు వీటన్నింటినీ ప్రయివేటు సంస్థలకు కేటాయించాలని భావిస్తోంది.

రైతుల కష్టం ప్రభుత్వానికి పట్టదా..?

◆పంటలకు గిట్టుబాటు ధర కల్పించాల్సిందే..

◆లేకుంటే అన్నదాతకు మద్దతుగా మరో ఉద్యమం

◆కలెక్టరేట్ ఎదుట ధర్నాలో రైతు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు

◆ముగిసిన రైతు పాదయాత్ర

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు కనీస గిట్టుబాటు ధర లేక కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసి నష్టపోతున్నా వారిని ఆదుకోవాలన్న ధ్యాస కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లేవాని రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నించారు. జిల్లాలోని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రభుత్వమే పంటలు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7న ఉరవకొండ నుంచి చేపట్టిన రైతుల పాదయాత్ర సోమవారం ముగిసింది. అందులో భాగంగా కలెక్టరేట్ ఎదుట సోమవారం ఉదయం ధర్నా నిర్వహించారు. ఎండిపోయిన మిరపను రోడ్డుపై వేసి నిరసన తెలిపారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తరిమెల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన ధర్నాకు సిఐటియు నాయకులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, ప్రకాష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, ఐద్వా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి, జిల్లా కోశాధికారి చంద్రిక మద్ధతుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రైతులు మిరప, పత్తి, పప్పుశనగ, సీడ్ జొన్న పంటలు పండించిన రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పంటలను కోల్డ్ స్టోరేజ్‌లో దాచి వాటికి అద్దె కట్టలేని దుస్థితి ఉందన్నారు. రైతులు పండించిన అన్ని పంటలకూ గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులు స్పందించి గిట్టుబాటు ధర అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. పప్పుశనగ, పత్తి, సీడ్‌జొన్న తదితర అన్ని పంటలకూ మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పదించకపోతే ఢిల్లీ రైతు పోరాటం తరహాలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు వి.శివారెడ్డి, విరుపాక్షి, మధుసూదన్ నాయుడు, రాజారామ్ రెడ్డి, బిహెచ్.రాయుడు, దస్తగిరి, చెన్నారెడ్డి, సంజీవరెడ్డి, వెంకట కొండ, శ్రీనివాసులు, కొండారెడ్డి, రమీజా, రాము, నాగమ్మ, రామకష్ణ, విశ్వనాథ, పోలయ్య, చెన్నారెడ్డి, ఈరప్ప, వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు.

12న అనంతలో 'యువత పోరు'

వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి - పోస్టర్లు విడుదల

ఫీజుపోరు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వైసిపి ఆధ్వర్యంలో ఈనెల 12న అనంతపురంలో యువత పోరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైసిపి జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి తెలిపారు. ఈమేరకు సోమవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12న ఉదయం అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమై సప్తగిరి సర్కిల్, సూర్యానగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్ వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుచిందన్నారు. తక్షణం రూ.4,600 కోట్ల బకాయిలు చెల్లించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్ పాలనలో 17 మెడికల్ కళాశాలలకు శ్రీకారం చుడితే కూటమి ప్రభుత్వం వాటిని ప్రయివేట్ పరం చేయడానికి సిద్ధమవుతోందన్నారు. ఆయా చర్యలను నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో చేపట్టనున్న 'యువత పోరు'లో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అహుడా మాజీ ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నాయకులు రమేష్‌గౌడ్, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండల కేంద్రంలోని వాసవీ కళ్యాణ మండపంలో ఈనెల 12న నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శైలజానాథ్, మాజీ ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్దఎత్తున తరలివచ్చి యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎం.వీరాంజనేయులు, నార్పల సత్యనారాయణరెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, తరిమెల వంశీగోకుల్‌రెడ్డి, బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి చామలూరు రాజగోపాల్, గువ్వల శ్రీకాంత్ రెడ్డి, పూల ప్రసాద్ వరుకూటి కాటమయ్య వైసీపీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తాడిపత్రి : విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలో ఈనెల 12న చేపట్టనున్న యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసిపి నాయకులు గంగలకుంట కేశవరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

రాయదుర్గం : ఈ నెల 12వ తేదీ అనంతపురం నగరంలో వైసిపి ఆధ్వర్యంలో చేపట్టనున్న 'ఫీజు పోరు (యువత పోరు) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని మెట్టు నివాసంలో 'యువత (ఫీజు)పోరు' పోస్టర్‌ను విడుదల చేశారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పేద విద్యార్థుల తరపున వైసిపి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప పాల్గొన్నారు.

రూ.135.08 కోట్లతో డ్రాఫ్ట్ బడ్జెట్

అనంత స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో ఆమోదం

స్టాడింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మేయర్, అధికారులు, సభ్యులు

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.135.08 కోట్లతో అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ డ్రాఫ్ట్ బడ్జెట్‌ను సోమవారం నాడు స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఆమోదించారు. మేయర్ మహమ్మద్ వసీం సలీం అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో కమిషనర్ బాలస్వామి, సూపరిండెంట్ ఇంజినీర్ చంద్రశేఖర్ డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లుతో పాటు వివిధ శాఖల అధికారులు, స్టాడింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు.

కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కలు ఎక్కువ అయ్యాయని, వీటిని నివారించలని మేయర్ కమిషనర్‌ను కోరారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ గతంలో వీధి కుక్కల పట్టివేతకు రూ.34 లక్షలు బిల్లులు పెట్టారన్నారు. కుక్కల పట్టివేతకు సంబంధించి ఏజెన్సీకి ఎలాంటి వర్క్ ఆర్డర్లు జారీ కాలేదన్నారు వర్క్ ఆర్డర్ లేకుండా లక్షల రూపాయలు బిల్లులను చెల్లించటం సాధ్యం కాదన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు రూ.14 లక్షలు బిల్లులు గతంలో చెల్లించాలన్నారు. మిగతా బకాయిలు చెల్లిస్తే కానీ కుక్కల పట్టివేతకు ఏజెన్సీ ముందుకు రాని పరిస్థితి ఉందన్నారు. దీనిపై స్టాండింగ్ కమిటీ సభ్యులు నరసింహులు మాట్లాడుతూ కొత్త ఏజెన్సీనికి ఈ బాధ్యతలు ఇవ్వాలన్నారు. కమిటీ సభ్యుడు రహమతుల్లా మాట్లాడుతూ కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు టెండర్లు నిర్వహించడమే కానీ పనులు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన టెండర్లు ప్రభుత్వ ఆదేశాలు మేరకు రద్దు చేశామన్నారు. ఇకపై వార్డుల్లో అత్యవసరమైన అభివృద్ధి పనులు ఉంటే తన దష్టికి తీసుకురావాలన్నారు. క్లాప్ ఆటోలకు సంబంధించి బకాయిలు చెల్లించకపోవడంతో వాటి స్థానంలో అద్దె ట్రాక్టర్లను తీసుకుంటున్నామని తెలిపారు.

ఐసీడీఎస్ పీడీగా నాగమణి బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న పీడీ నాగమణి

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం ఐసీడీఎస్ పీడీగా నాగమణి సోమవారం బాధ్యతలు చేపట్టారు. కర్నూలు జిల్లా మంత్రాలయం సీడీపీఓగా పని చేసిన ఆమె ఏపీడీగా ఉద్యోగోన్నతి లభించింది. ఇటీవల అనంతపురం ఐసీడీఎస్ రెగ్యులర్ పీడీగా ప్రభుత్వం నియమించింది. ఈ నేపథ్యంలో సోమవారం ఆమె బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్‌ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెను సీనియర్ అసిస్టెంట్లు ధనలక్ష్మి, బాబా నూరుద్దీన్, డీసీపీవో మంజునాథ్, సోషల్ కౌన్సిలర్లు వెంకట్, రమాదేవి, డీవీసీ లీగల్ కౌన్సిలర్ నర్మద, డీఈవో గీత పీడీని మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

జెడ్.వీరారెడ్డి కాలనీ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుత్తి

మున్సిపాలిటీ పరిధిలోని జెడ్.వీరారెడ్డి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి వి.నిర్మల, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ప్రధాన గేటు ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్.వీరారెడ్డి కాలనీకు వెళ్లేందుకు ప్రధాన రహదారి లేక కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాలనీలో అంతర్గత రోడ్లు నిర్మించాలన్నారు. విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వీధి దీపాలను వెలిగించాలన్నారు. తాగునీటి సౌకర్యంతో పాటుగా కాలనీలో స్పాట్ డెలివరీ ట్యాంకులను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బి.జబ్బార్‌మియాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రేవతి, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నేటి నుంచి శిక్షణ

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం రూరల్

మండలంలోని బోరంపల్లి గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళ వారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పివి.ప్రతాపరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకూ నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్స్, బ్యాంకు మేనేజర్, పరిశ్రమల శాఖ ఎల్‌డిఎం, తదితరులు పాల్గొని శిక్షణ ఇవ్వడంతో పాటు సిర్టిఫికెట్ ప్రదానం చేస్తారని తెలిపారు.

రోడ్డు, బస్సు కోసం విద్యార్థుల నిరసన

ప్రజాశక్తి-బొమ్మనహాల్

మండలంలోని బండూరు గ్రామానికి చెందిన పలువురు విద్యార్థులు ఉద్దేహాల్ జడ్పీ హై స్కూల్ లో చదువుతున్నారు. వీరు ప్రతి రోజూ కాలినడకన ఉద్దేహాల్‌కు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే గతంలో కురిసిన భారీ వర్షాలకు పలుచోట్ల రోడ్డు కొట్టుకుపోవడంతో పాటు గుంతలు ఏర్పడడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సోమవారం విద్యార్థులు నిరసన తెలిపారు. వారు మాట్లా డుతూ ప్రతి రోజూ రానూ పోనూ 6 కిలోమీటర్లు నడవాల్సి వస్తోందని, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామానికి రోడ్డు వేయడంతో పాటు బస్సు నడపాలని కోరారు.

ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం విశ్వవిద్యాలయం పరిధిలో విద్యనభ్యశించే విద్యార్థులు ఉద్యోగాల కోసం ఉపాధి కల్పించే పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జెఎన్‌టియు రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల, వాద్వాని ఫౌండేషన్ సంయుక్తంగా హ్యూమానిటీస్ విభాగం ఇఇఇ విభాగం సెమినార్ హాలులో ట్రైనింగ్ ది ట్రైనర్స్ ప్రోగ్రాం ఆన్ ఎంటర్ పెనుయూ ఆర్ అండ్ వెంచర్ క్రియేషన్ అనే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ స్థాయిలో ఆఫ్రిక, కెనడా, ఆసియా వంటి ఖండాల్లో లక్షల మందికి ఎంటర్ ప్రైనర్స్ (కంపెని స్థాపకులుగా) వాద్వాని ఫౌండేషన్ శిక్షణ ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అకడమిక్, ప్లానింగ్ డైరెక్టర్ ఎస్వి సత్యనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ పి.చెన్నారెడ్డి, ఆచార్య టి.నారాయణరెడ్డి, డాక్టర్ సాంబయ్య, 150 అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రిజిస్ట్రార్ కృష్ణయ్య

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ఇంటర్ పరీక్షలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం పట్టణంలోని కమలానగర్ శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను తనిఖీ చేశారు. సోమవారం జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు (జనరల్ విద్యార్థులు) 16,623 గాను 16,367 మంది హాజరు అయ్యారు. 256 మంది గైర్హాజరు అయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,780 గాను 1,737 మంది హాజరు కాగా, 43 మంది గైర్హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ తో పాటు కన్వీనర్, జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ, ప్రాంతీయ పర్యవేక్షణాధికారి యం.వెంకటరమణ నాయక్ పరీక్ష కేంద్రాల తనిఖీలో పాల్గొన్నారు.

'ఉపాధి' లక్ష్యాన్ని చేరుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఉపాధి హామీ పథకం, జిఎస్‌డబ్ల్యుఎస్, ఎంఎస్‌ఎంఈ సర్వే, పి4 సర్వే, తదితర అంశాలపై డ్వామా పీడీ, డీఎల్డీవోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు, ఏపీడీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులన్నింటినీ అనుకున్న సమయంలోపు పూర్తి చేయాలన్నారు. ఖాళీగా ఉన్న 72 ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మేట్లను వారం రోజుల్లో నియమించాలన్నారు. ఎంఎస్‌ఎంఈ సర్వేకు సంబంధించి పెండింగ్ ఉన్న 21,883 మంది సర్వే వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పీడీ సలీమ్ బాషా, డిపిఒ నాగరాజు నాయుడు, డిఎంహెచ్ఒ డా॥ఈబి.దేవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వద్దు : కలెక్టర్

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించే అర్జీలపై ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఒ ఏ.మాలోల, డిప్యూటీ కలెక్టర్‌లు తిప్పేనాయక్, ఆనంద్, రామ్మోహన్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి 419 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుదారులతో మాట్లాడాలన్నారు. ప్రభుత్వ పథకాల అమల్లో పారదర్శకత పాటించాలన్నారు. అనంతరం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం నగదును ఒకటవ తేదీన మొదటి ఒక గంటలో 100 శాతం పంపిణీ చేసిన వారికి కలెక్టర్ బెస్ట్ పెర్ఫార్మెన్స్ సర్టిఫికెట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామచంద్రారెడ్డి, సిపిఒ అశోక్ కుమార్, డీఆర్డీఏ పీడీ ఈశ్వరయ్యతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

అంగన్వాడీల అక్రమ అరెస్టులు హేయం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్- అరెస్టులకు నిరసనల వెల్లువ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చలో విజయవాడకు వెళుతున్న అంగన్‌వాడీలను అక్రమ అరెస్టు చేయించడం దుర్మార్గమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ అన్నారు. సోమవారం అనంతపురం టవర్‌క్లాక్ సర్కిల్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలతో మానవహారంగా ఏర్పడి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని విజయవాడలో నిర్వహించే శాంతియుత ధర్నాకు బయలుదేరిన జిల్లాకు చెందిన అంగన్వాడీలను కడప జిల్లా ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో పోలీసులు అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. వైసిపి హయాంలో దాదాపు 42 రోజుల అంగన్‌వాడీల సమ్మె సందర్భంగా అప్పటి టిడిపి నాయకులు శిబిరాల వద్దకు వచ్చి తాము అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే ఇంత వరకూ పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. అంగన్‌వాడీలు బతికుండగా వేతనాలు పెంచకుండా, చనిపోయాక మట్టి ఖర్చులు రూ.20 వేలు ఇస్తామని అంగీకరించి, రూ.15 వేలే చెల్లించేలా జీవో ఇచ్చినందుకు కూటమి నేతలు సిగ్గు పడాలన్నారు. సుప్రీంకోర్టు చెప్పినట్లు అంగన్వాడీలకు గ్రాడ్యుటి చట్టాన్ని అమలు చేయకుండా, రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించి చేతులు దులుపుకుంటామంటే ఒప్పుకునేదిలేదన్నారు. సెంటర్ అద్దెలు, వంట ఖర్చులు నెలల తరబడి బకాయిలు పెడితే ఇచ్చే రూ. 11 వేల వేతనం వీటికే సరిపోతుండగా, కుంటుంబాలను ఎలా పోషించుకోవలని ప్రశ్నించారు. అధికారంలోకి రానప్పుడు ఒక మాట వచ్చిన తర్వాత మరొక మాట పాలకవర్గాలు మాట్లాడడం సరైనది కాదన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు కట్టుబడి ఉండాలని కోరారు. తక్షణం అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, మొబైల్ యాప్ పని భారాన్ని తగ్గించాలన్నారు. గ్రాట్యూటి చట్టాన్ని అమలు చేయాలని, మినిట్స్‌లో అంగీకరించిన అంశాలన్నిటికీ జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చాలా తీవ్రమైనవో పోరాటాలు చేయాల్సి వస్తుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మన్నిల రామాంజనేయులు, నగర కార్యదర్శులు ముత్తూజా, వెంకటనారాయణ, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, నగర అధ్యక్ష, కార్యదర్శులు ఎర్రిస్వామి, తిరుమలేష్, పెన్నా, అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు అరుణమ్మ, నక్షత్ర, రేవతి, పార్వతి, పద్మ, జ్యోతి, లక్ష్మీదేవి, ఆటో యూనియన్ నాయకులు ఆజాంబాషా, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు : జి.ఓబులు

శింగనమల : అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. అంగన్వాడీ, మినీ అంగన్వాడీ హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో జరిగే ధర్నాకు వెళ్తున్న అంగన్వాడీలను ఎక్కడికెక్కడ రైల్వేస్టేషన్లలోనే నిలిపి అరెస్టు చేయడం చాలా దుర్మార్గమన్నారు. అర్ధరాత్రి సమయంలో మహిళలు అని చూడకుండా రైల్వేస్టేషన్లలో నిర్బంధించడం దారుణమన్నారు. అంగన్వాడీల వేతనాలు పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని ఎన్నిసార్లు సమస్యల అర్జీలు సమర్పించినా పట్టించుకోవడం లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం దాదాపు 42రోజులు సమ్మె చేస్తే అప్పట్లో టిడిపి నాయకులు తాము అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 9నెలలు కావస్తున్నా అంగన్వాడీలను పట్టించుకున్న పాపానపో లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్రమ అరెస్టులకు పాల్పడకుండా అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

నార్పల : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో చేపట్టిన మహాధర్నాకు మద్దతుగా సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేట్ అమలు చేయాలని మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షుడు శ్రీదేవి, సెక్టార్ లీడర్లు రేణుకాదేవి, సుధామణి, రామాంజనమ్మ, అంగన్వాడీలు, మినీ కార్యకర్తలు, సహాయకురాళ్లు పాల్గొన్నారు.

నార్పలలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

అనంతపురం టవర్‌క్లాక్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

బుక్కరాయసముద్రం : చలో విజయవాడకు వెళ్లకుండా అంగన్వాడీలను అక్రమంగా అరెస్టు చేయడం బాధాకరమని సిఐటియు నాయకులు నాగేంద్ర అన్నారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీలతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తుంటే అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకురాళ్లు నారాయణమ్మ, సుబ్బలక్ష్మి, జి.లక్ష్మీదేవి, గీతమ్మ, సర్ల లక్ష్మి, గాయత్రి పాల్గొన్నారు.

రాయదుర్గం : అంగన్వాడీ వర్కర్లను అక్రమంగా అరెస్టు చేయడం, నిర్బంధించడం సిగ్గుచేటని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున విమర్శించారు. అంగన్వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగా సోమవారం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ వర్కర్లతో కలిసి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అంగన్వాడీ వర్కర్ల ధర్నాకు సిపిఎం సీనియర్ నాయకులు ఎన్.నాగరాజు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.మల్లికార్జున మద్దతు తెలిపారు. ధర్నాలో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి మేరీ, సెక్టార్ లీడర్లు చంద్రకళ, కృష్ణవేణి, మెహ్రూన్, రుద్రమ్మ, మల్లక్క, రాధిక, శోభ, ఉలిగమ్మ, అనురాధ, రుద్రమ్మ, రూప, లలిత, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

దివ్యాంగుల హక్కుల చట్టం పుస్తకావిష్కరణ

అనంతపురం క్రైం : దివ్యాంగుల హక్కుల చట్టం (తెలుగు అనువాదం) పుస్తకాన్ని సోమవారం స్థానిక మహిళా పోలీస్‌స్టేషన్‌లో సిఐ జి.వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు పిఎండి షఫీ, లీగల్ అడ్వైజర్ జెన్నే ఆనంద్, ఉమ్మడి అనంతపురం జిల్లా కో-ఆర్డినేటర్ హరినాథ్‌రెడ్డి, కార్యదర్శి రసూల్, జిల్లా అధికార ప్రతినిధి ఈశ్వర్, జిల్లా మాహిళా నాయకురాలు లక్ష్మీదేవి, మరియు చంద్ర, వెంకటేష్, గోపాల్, గోవిందమ్మ, దివ్యాంగులు పాల్గొన్నారు.

బీసీ హాస్టళ్లకు పూర్వ వైభవం తీసుకొద్దాం

అనంతపురం రూరల్ : రాష్ట్రంలోని బిసి హాస్టళ్లకు పూర్వ వైభవం తీసుకొద్దామని ఎమ్మెల్యే పరిటాల సునీత సోమవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. వైసిపి అసమర్థ పాలనలో నిర్వీర్యమైన బిసి ప్రభుత్వ హాస్టళ్లను తిరిగి గాడిలో పెడదామన్నారు. బిసిలకు పెద్దపీట వేసిన ఘనత సిఎం చంద్రబాబు, టిడిపికే దక్కుతుందన్నారు.

ఇళస్థలాలు మంజూరు చేయాలి

ఉరవకొండ : సర్వే నెంబర్ 379లో అర్హత ఉన్న ఎస్సీ లబ్ధిదారులకు ఇళ్లస్థలాలు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టాలని దళిత యువజన సంఘం అధ్యక్షులు డి.ఎర్రిస్వామి కోరారు. సోమవారం ఉరవకొండ తహశీల్దార్ తహశీల్దార్ మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నారాయణస్వామి, నాగభూషణ, పరమేష్, నాగరాజు పాల్గొన్నారు.

అగాపే ఆశ్రమంలో అన్నదానం

యాడికి : మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీ ఉన్న అగాపే ఆశ్రమంలో సోమవారం అన్నదానం చేశారు. హైదరాబాద్‌కు చెందిన భోగాతి సూర్యనారాయణరెడ్డి, భార్గవి కుమారుడు రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్నదానానికి సహకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవంత్ స్నేహితులు ఇమామ్‌వలి, మల్లికార్జున్, ఎస్ఎం.బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సరస్వతి పూజ

సరస్వతి పూజ చేస్తున్న విద్యార్థినులు

యల్లనూరు : మండల పరిధిలోని పెద్దమల్లేపల్లి గ్రామ సమీపంలో ఉన్న శారదా విద్యా మందిరంలో సోమవారం సరస్వతి పూజ చేశారు. ఈ సందర్భంగా సరస్వతి అమ్మవారికి పూలు, పండ్లను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామలక్ష్మిరెడ్డి, ఉపాధ్యాయులు అంకిరెడ్డి, సూరి, ప్రసాద్, తిమ్మారెడ్డి, శ్రీనివాసులు, ఖాసీంవలి, పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిపిపిని సందర్శించిన 'ఎస్‌ఆర్ఐటి' విద్యార్థులు

శింగనమల : బుక్కరాయసముద్రం మండల పరిధిలోని రోటరీపురం వద్ద ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్) ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు కడప జిల్లాలోని ముద్దనూరులో ఉన్న రాయలసీమ థర్మల్ పవర్‌ప్లాంట్ (ఆర్‌టిపిపి)ని సందర్శించారు. ఇందులో భాగంగా ప్లాంట్ కార్యకలాపాలు, ఇంధన నిర్వహణ, బాయిలర్ పని తీరు, టర్బైన్ కార్యకలాపాలు, విద్యుత్ పంపిణీ విధానాల అవలోకనం, ఇంజినీర్లు థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ప్రాముఖ్యత, పర్యావరణ పరిగణనలు, పరిశ్రమలో భద్రతా చర్యలను వివరించారు. ఈ సందర్శనలో విద్యార్థులతోపాటు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఇఇ విభాగం అధ్యాపకులు శివలింగమయ్య , ప్రశాంతి, పద్మావతి పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని కాపాడాలి

ఉరవకొండ : రాష్ట్రంలో మత సామరస్యాన్ని కాపాడాలని నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం సభ్యులు కోరారు. ఈమేరకు సోమవారం ఉరవకొండ తహశీల్దార్ మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 4న రాయచోటిలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఉత్సవ వేడుకలో జరిగిన ఘటన పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వీరశైవ సంక్షేమ సమాజం కార్యదర్శి పాటిల్ నిరంజన్‌గౌడ్, దేశాయి గంగాధర్, ఉపాధ్యక్షురాలు మఠం నందిని, చీకులగురికి బొజ్జప్ప, మఠం యోగేశ్వరస్వామి, రాకెట్ల మఠం వీరేష్‌స్వామి, మోపిడి చంద్రమౌళి, ఉండబండ బండప్ప, వికాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు సామాజిక తనిఖీ

అనంతపురం : 2024-25 రబీలో సాగు చేసిన పంటలకు సంబంధించి ఈ-పంట నమోదుపై ఈనెల 10 నుంచి 15వ తేదీ వరకూ సామాజిక తనిఖీ నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి యు.ఉమామహేశ్వరమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీ పంటలకు సంబంధించి ఈనెల 8వతేదీ వరకూ ఈ-పంట నమోదు చేపట్టామన్నారు. ఇందుకు సంబంధించి ఈనెల 9న ఇకెవైసి పూర్తి చేశామన్నారు. ఈనేపథ్యంలో ఈనెల 10 నుంచి 15వ తేదీ వరకూ ఆయా రైతు సేవా కేంద్రాల్లో ఈ-పంట వివరాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు.

ఈపంట నమోదుపై అభ్యంతరాల స్వీకరణ

అనంతపురం : ఈనెల 10 నుంచి 15వతేదీ వరకూ ఈ పంట నమోదుపై అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారిణి జె.శశికళ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా సామాజిక తనిఖీ కోసం ఆయా రైతు సేవా కేంద్రాల్లో జాబితాను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే తెలియజేయాలని కోరారు.

నేడు మండల సమావేశం

శింగనమల : మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి యోగేశ్వరి అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ భాస్కర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలంలోని సభ్యులు అందరూ హాజరుకావాలన్నారు. వారి బంధువులు సమావేశానికి రావద్దన్నారు. ఈ సమావేశంలో సభ్యులు తమ గ్రామాల్లో సమస్యలను సమావేశం దృష్టికి వచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

'సత్యసాయి' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

దీక్షలు చేస్తున్న సిఐటియు నాయకులు, కార్మికులు

శ్రీ సత్యసాయి తాగునీటి పథకంలో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమ్మె సందర్భంగా చేసిన అగ్రిమెంట్‌ను అమలు చేయాలని, పెండింగ్ వేతనాలు, ఇఎస్ఐ, పిఎఫ్ చెల్లించాలని, నెలనెలా వేతనాలు చెల్లించాలని, గత ప్రభుత్వంలో క్యూ సి అండ్ క్యూ ఎ కమిటీ ఇచ్చిన ప్రతిపాదనలు రద్దు చేయాలని, కాంట్రాక్టు విధానం రద్దు చేసి కార్మికులను రెగ్యులర్ చేయాలని, పదవీ విరమణ పొందిన కార్మికులకు గ్రాట్యూటీ, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అన్ని బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ నారాయణ మన్నెల రామాంజనేయులు, ఎటిఎం నాగరాజు, శ్రీసత్యసాయి వాటర్ వర్కర్స్ కాంట్రాక్ట్, ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతకాయల నరేష్, శ్రీరాములు, మధు, రమేష్‌రెడ్డి, ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కృష్ణమూర్తి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయండి

వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ మార్చి 12వ తేదిన విజయవాడలో చేపడుతున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ చట్టం పేదలకు ఒక వరమని ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలు గత రెండు నెలల నుంచి చేసిన పనులకు వేతనాలు చెల్లించాలన్నారు. అడిగిన వారందరికీ పనులు కల్పించాలని, పనులు జరిగే చోట కనీస సౌకర్యాలు మంచినీళ్లు, నీడ, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లు, అందుబాటులో ఉంచాలన్నారు. పని ముట్లు ఇవ్వాలన్నారు. సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలన్నారు. రోజు కూలి రూ.600 ఇవ్వాలన్నారు. పే స్లిప్పులు అందరికీ ఇవ్వాలని, ఉపాధి హామీ మేట్లకు గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.భాస్కర్, సోమశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు పుష్పరాజు, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్ : ఉపాధి హామీ కూలీల హక్కుల కోసం ఈనెల 12వ తేదీ విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని జి.కొట్టాల, తిమ్మాపురం గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులను వ్యకాసం నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు మారుతీప్రసాద్, కసాపురం రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న వ్యకాసం నాయకులు

పుట్లూరు : ఉపాధి హామీ చట్టంలో పని చేస్తున్న కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న విజయవాడలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం మండలం కేంద్రంతోపాటు బాలాపూర్ గ్రామాల్లో ఉపాధి కూలీలను కలుసుకుని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి టి.పెద్దయ్య, నాయకులు భాస్కర్‌రెడ్డి, జి.వెంకటచౌదరి, కె.నాగభూషణ, వెంకట్రామిరెడ్డి, రవణమ్మ, లక్ష్మీదేవి, సరస్వతి, కూలీలు పాల్గొన్నారు.

ప్రతిభా విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-గుత్తి

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అతిథులు

పట్టణంలో కోట ప్రాంతంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు సోమవారం బహుమతులు అందజేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు 10వ తరగతి మోడల్ పరీక్షలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ షేక్ రుకియా బేగం, గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ వీకే వాణి , పాఠశాల హెచ్ఎం సుభాన్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కెఎస్‌కె ట్యూషన్స్ నిర్వాహకుడు కె.సునీల్‌కుమార్, సాధన పాఠశాల కరస్పాండెంట్ పి.కృష్ణయ్య, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు లాల్‌శేఖర్, పట్టణ కార్యదర్శి ధను, నాయకులు నవీన్ యాదవ్, సాయి, భరత్, జిలాన్, పాఠశాల ఉపాధ్యాయులు రఘురాం, పిటి ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మెహ్ఫిల్ రెస్టారెంట్‌లో హలీం పండుగ

ప్రొప్రైటర్ యల్లనూరు మహమ్మద్ తాజుద్దీన్

ప్రజాశక్తి-అనంతపురం సిటీ

రంజాన్‌ను పురస్క రించుకుని నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న మెహ్ఫిల్ ఫ్యామిలీ రెస్టారెంట్ హలీం పండుగకు స్వాగతం పలుకుతోందని ప్రొప్రైటర్ తాజుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా తమ రెస్టారెంట్ ద్వారా నాణ్యమైన, రుచికరమైన హలీంను అందిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా హలీంను తయారు చేయడానికి నిష్ణాతులైన మాస్టర్లను తీసుకొచ్చామన్నారు. చికెన్, మటన్ వెరైటీలను ప్రజలకు రాజీ పడకుండా నాణ్యతగా అందిస్తున్నట్లు చెప్పారు. చికెన్ హలీం రూ.180, మటన్ హలీం రూ.270కు అందిస్తున్నామన్నారు. అంతేకాకుండా మెహ్ఫిల్ రెస్టారెంట్‌లో వెజ్‌నాన్ వెజ్ వంటకాలు అద్భుతంగా అందిస్తున్నట్లు తెలిపారు. తమ వద్ద అరేబియన్, ఇండియన్, చైనీస్, టర్కీస్, ఇరానీ చాయ్, దాదాపుగా 150కిపైగా వెరైటీలు వెజ్ నాన్ వెజ్ వంటకాలు లభిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని అనంతపురం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మెహ్ఫిల్ హలీం సెంటర్

యాదవులకు ఎమ్మెల్సీ సీటు కేటాయింపుపై హర్షం

శింగనమల : ఎమ్మెల్యే కోటా కింద బీద రవిచంద్ర యాదవ్‌కు ఎమ్మెల్సీ కేటాయించడంపై టిడిపి నాయకులు బండమీదపల్లికి చెందిన కాయల రమణయాదవ్ సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ సీటు కేటాయించి యాదవులకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

'బాలాజీ'లో ప్రాంగణ నియామకాలు

ప్రజాశక్తి-అనంతపురం

స్థానిక రుద్రంపేట బైపాస్ ఆలమూరు రోడ్డులో ఉన్న శ్రీ బాలాజీ ఎంసిఎ కళాశాలలో గ్రాస్ రూట్స్ కంపెనీ వారు ఎస్ఒపి, ప్రాసెస్ అసోసియేట్ స్థానాలకు సోమవారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఇందులో 13 మంది విద్యార్థులను బెంగుళూరులో పని చేయడానికి ఎంపిక చేశారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ పల్లె కృష్ణకిషోర్, డైరెక్టర్ పల్లె సింధూరారెడ్డి, ప్రిన్సిపాల్ సి.మన్మథేశ్వరరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీనివాసులురెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ఎంసిఎ విభాగాధిపతి కబీర్‌బాషా, ఎంబిఎ విభాగాధిపతి సర్ఫరాజ్ రహీమ్, తదితరులు పాల్గొన్నారు.

సజావుగా వేలంపాట

నార్పల : మండల పరిధిలోని గూగూడులో వెలసిన కుళ్లాయిస్వామి ఆలయ ఆవరణలో ఇఒ సాకేతపురం శోభ, గ్రామపెద్దల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వేలంపాటలు సజావుగా ముగిశాయి. సప్లయర్స్, చెక్కర, టెంకాయల విక్రయానికి వేలంపాటలు నిర్వహించగా గతేడాదికంటే ఈసారి లక్షన్నర వరకూ ఆదాయం వచ్చినట్లు ఇఒ తెలిపారు.

డాక్టర్ మోహన్‌రెడ్డికి తప్పిన ప్రమాదం

ప్రమాదానికి గురైన వాహనం

అనంతపురం సిటీ : అనంతపురం నగరంలోని సాయినగర్‌లో ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కేతిరెడ్డి మోహన్‌రెడ్డికి ఆదివారం బెంగళూరు హైవేలో జరిగిన రోడ్డు ప్రమాదంలో త్రుటిలో ప్రమాదం తప్పింది. ఆదివారం బెంగళూరులోని ఓ కాన్ఫరెన్స్‌కు వెళ్తుండగా బాగేపల్లి సమీపంలో ఎదురుగా వాహనాన్ని తప్పించబోయి ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఎలాంటి ఇబ్బంది లేకపోవడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం బెంగళూరులోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

IN THE COURT OF THE VI ADDL DISTRICT JUDGE : GOOTY.
E.A. 160 /2023 in E.P.128/2022 in O.S.5/2021
Between:
Syed Basha and others ...Petitioners -D.Hrs
V/S
Gandikota Krishnanarayana (Died)
G.Raghuveera and others ...Respondents
2వ ప్రతివాదికి నోటీసు
R2: G.Narayanamma W/o Late G.Seashaiah, aged 85 years, Dependant, D.No.17-992A Upstairs, Behind Sai Baba Temple, Venugopal Nagar, Anantapuram.
పై అర్జీదారురాలు దాఖలు చేసిన అర్జీలో 1వ ప్రతివాది అయిన G.Krishnanarayana మరణించినందున నిన్ను అతని వారసురాలిగా చేర్చుటకు గాను E.A. 160 /2023 అర్జీ దాఖలు చేసియున్నారు.సదరు అర్జీ మీ యొక్క హాజరు నిమిత్తం తేదీ 24-03-2025 నాటికి వాయిదా వేసియున్నారు. ఆ దినం మీరు పై కోర్టు ఎదుట ఉ.10:30 గం॥లకు వకీలు ద్వారా గానీ లేదా స్వయముగా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పై దావాను మీ పరోక్షమందు తీర్మానం కాగలరు.
(G.Venkata Reddy)
Advocate for Petitioners.
Cell No.984815261

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు స్వయం సహాయక సంఘాలను పర్యవేక్షిస్తున్న విఒల చొరవ చాలా అవసరమని ఎపి మాస్ జిల్లా సమన్వయకర్త లక్ష్మీదేవి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సరఫరా అవుతున్న తాగునీరు కలుషితం లేకుండా ఉండేలా చూడటంతోపాటు పారిశుద్ధ్యం, పరిశుభ్రత పాటించేలా సంఘాల సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఒ ఐలీల్, స్త్రీనిధి ఎజిఎం హనుమేష్, తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం

ప్రజాశక్తి-ఉరవకొండ

మహాత్మా సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దామని దళిత సంఘాలు, విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఉరవకొండలోని గాంధీ హరిజన హాస్టల్ ప్రాంగణంలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌సిఎస్ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, దళిత గిరిజనుల హక్కుల సాధన సమితి అధ్యక్షులు గోపాల్, చాబాల సర్పంచు మల్లెల జగదీష్, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మధు, జివివికె రాష్ట్ర ఉపాధ్యక్షులు సాకే పురుషోత్తం, డిజిహెచ్‌ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాకే రమేష్‌బాబు, హ్యూమన్ రైట్స్ కన్వీనర్ లాలూసాహెబ్, రామాంజనేయులు, ఆనంద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులపై దళిత సంఘాల నిరసన

ప్రజాశక్తి-యల్లనూరు

తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న దళిత సంఘాల నాయకులు

ఎస్సీ, ఎస్టీ, దళిత గృహ విద్యుత్ బిల్లులపై దళిత సంఘాలు, ఎంఆర్‌పిఎస్ నాయకులు సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా ఎస్సీ, ఎస్టీల గృహాలకు విద్యుత్ బిల్లు వచ్చిందే లేదన్నారు. అంతేగాకుండా ఎస్సీలు గృహ వినియోగంలో ఎక్కువ విద్యుత్ వాడిన దాఖలాలు కూడా లేవన్నారు. గత ప్రభుత్వ నింబంధల మేరకు 200 యూనిట్లకు లోబడే విద్యుత్‌ను వినియోగించుకుంటున్నామన్నారు. ఈ సమయంలో ఎస్సీ, ఎస్టీల గృహాలకు విద్యుత్ తీగలను తొలగించడం బాధాకరమన్నారు.

ఓ ఇంటికి రూ.25,980 విద్యుత్ బిల్లు

మండల కేంద్రంలోని దళిత సామజిక వర్గానికి చెందిన బాలరాజు ఇంటికి ఏకంగా రూ.25,980 విద్యుత్ బిల్లు వచ్చింది. బిల్లును చూసిన బాధితుడు అవాక్కయ్యాడు. తాను పుట్టినప్పటి నుంచి ఇంత బిల్లు ఎప్పుడూ చూడలేదని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ఇళ్ల కరెంటు బిల్లులపై స్పందించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ రాజాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ బాలనరసింహులు, నరసింహ, ప్రహ్లాద, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు సరఫరా చేయాలి

మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో దళిత కాలనీలకు తాగునీరు సరఫరా చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు సోమవారం స్థానిక కార్యాలయంలో తహశీల్దార్ రాజాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొప్పేపల్లి, నీర్జాంపల్లి, బుక్కాపురం, తదితర పంచాయతీల్లో ఉన్న దళితవాడలకు తాగునీరు సరఫరా కావడం లేదన్నారు. ఇందుకు తహశీల్దార్ స్పందిస్తూ సమస్యపై ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు బాలనరసింహులు, నరసింహులు, కార్యదర్శులు బాలరాజు, ప్రహ్లాద, తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వారోత్సవాలు

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్ చౌదరి, గౌరవ సలహాదారు సూర్యనారాయణ రెడ్డి, సమితి మహిళా నాయకురాలు కందుల హేమలత సీనియర్ నాయకులు రంగరాజు, మనోహర్, వలి, గుత్తి టౌన్ వైస్ చైర్మన్ రామమోహన్, మండలం ప్రయివేటు పాఠశాల యాజమాన్యాల సంఘం నాయకులు అల్లా ప్రకాష్ హాజరయ్యారు. పలువురు డాక్టర్లను నర్సులను ఘనంగా సన్మానించారు. అలాగే కోట ప్రాంతంలో ఉన్న పురావస్తు శాఖ కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి సహాయ కార్యదర్శి వీరేష్, గౌరవ సభ్యులు దస్తగిరి, శివ, తదితరులు పాల్గొన్నారు.

RAYADURG MUNICIPALITY
e-Procurement Tender Notice
Tender Notice No 48/234/2024/E1 to 55/234/2024/E1, Date:11.03.2025

Name of scheme	General Funds
No.of Works	8 Nos
Total Estimated Amount	27.30 Lakhs
Bid Document download starting date	11.03.2025 @ 10:00 AM
Name and Address of Concerned Officer	Municipal Commissioner, Rayadurg Municipality, Cell: 9849905858

Further details can be seen @ e-Procurement market place at https://tender.apeprocurement.gov.in
Sd/- Commissioner
Rayadurg Municipality